సందేశం టైమ్స్
జాతీయ తెలుగు దిన పత్రిక
సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించండి.
శెట్టి వెంకటేష్ గౌడ్ సీఈవో
సెల్ నెంబర్ : 9052045 435,9542522611.

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
Published by
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు




శనివారం 04 జూలై 2026 | ● పేజీలు : 08 | ● వెల: 2/- | ● సంపుటి: 2 . సంచిక : 32 | ● ప్రచురణ : సూర్యాపేట | ● ఎడిటర్: శెట్టి వెంకటేష్



## మూలపేట జెడ్పీ పాఠశాల ఘన విజయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసలు.. 'నో అడ్మిషన్' బోర్డుపై హర్షం

పిఠాపురం, సందేశం టైమ్స్ ప్రతినిధి, 04 జూలై 2026: కాకినాడ జిల్లాలోని పిఠాపురం నియోజకవర్గం మూలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్హ కళ్వ్యాయాణ్ క్తం చేశారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడంతో 7వ తరగతి నుంచి ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం వరకు ప్రవేశాలు పూర్తయ్యాయని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన 'నో అడ్మిషన్' బోర్డుపై ఆయన ప్రత్యేకంగా స్పందించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం పెరగడం, విద్యా ప్రమాణాలు మెరుగుపడడం ఆనందదాయకమని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి, ఈ విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ విద్యాసంస్థలు మరింత నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఆయన ఆకాంక్షించారు.

## దేశ వైద్య చరిత్రలో ఉస్మానియా ఆస్పత్రి అరుదైన ఘనత.. ట్రాన్స్‌ప్లాంట్ వైద్య బృందాన్ని సన్మానించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ





హైదరాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి, 04 జూలై 2026: దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆస్పత్రిలో ఒకే రోగికి ఒకేసారి ఐదు అవయవాల (మల్టీ-విసెరల్) మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్య బృందాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ప్లాంట్ బృందానికి శాలువాలు కప్పి అభినందనలు తెలియజేసిన మంత్రి, ఈ అరుదైన విజయంతో ఉస్మానియా ఆస్పత్రి తెలంగాణకే కాకుండా దేశానికే గర్వకారణంగా నిలిచిందన్నారు. ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో ఒకటిగా గుర్తింపు పొందిన మల్టీ-విసెరల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్య బృందం సుమారు 36 గంటల పాటు నిర్విరామంగా శ్రమించి విజయవంతంగా పూర్తి చేయడం వైద్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టమని కొనియాడారు. ఈ విజయానికి కృషి చేసిన ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు, అనస్థీషియా నిపుణులు, గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు, క్రిటికల్ కేర్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్లు సహా ప్రతి ఒక్కరినీ మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అవయవదానం ద్వారా మరో ప్రాణానికి జీవం పోసిన దాత కుటుంబ సభ్యుల సేవాభావాన్ని ప్రశంసిస్తూ "అవయవదానం మహాదానం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ సమాజంలో విస్తృతంగా చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి యకత్వంలో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేలా అభివృద్ధి చేస్తున్నామని, గత రెండున్నరేళ్లలో ఆరోగ్యశాఖలో వేలాది ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు కొత్త పోస్టులను కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. ఆధునిక వైద్య పరికరాలు, కొత్త భవనాలు, మెరుగైన ఆపరేషన్ థియేటర్లు, అధునాతన వైద్య సదుపాయాలతో ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

## పోలియో నిర్మూలనలో తెలంగాణకు మరో విజయగాథ.. 41.53 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు



హైదరాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి, 04 జూలై 2026: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోలియో నివారణ కార్యక్రమం విజయవంతంగా పూర్తై 41,53,185 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడంతో లక్ష్యాన్ని మించి 101.4 శాతం లక్ష్య సాధన నమోదైనట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ తెలిపారు. పోలియో చుక్కల కేంద్రాలతో పాటు ఇంటింటికీ వెళ్లి ఇప్పటివరకు చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు అందించినట్లు వెల్లడించారు. నిర్మాణ ప్రాంతాలు, అధిక ప్రమాద ప్రాంతాలు, వలస కార్మికుల కాలనీలు, పట్టణ బస్తీలు, బాలల సంరక్షణ గృహాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం వల్ల ప్రతి చిన్నారికి సేవలు చేరువయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అంకితభావంతో పనిచేసిన వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు మరియు సంబంధిత శాఖల అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పోలియో రహిత తెలంగాణ లక్ష్యాన్ని కొనసాగించేందుకు ప్రజలు ఇదే విధంగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఉత్తర తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక.. మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచన

హైదరాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి, 04 జూలై 2026: రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రాబోయే మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచించారు. అల్పపీడన ప్రభావంతో జూలై 3 నుంచి 5వ తేదీ వరకు పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తర జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 100 నుంచి 120 మిల్లీమీటర్ల వరకు, మరికొన్ని జిల్లాల్లో 50 నుంచి 80 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో కూడా సాయంత్రం నుంచి రాత్రి వరకు మేఘావృత వాతావరణంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఉదయం వేళల్లో అక్కడక్కడ చిరుజల్లులు పడే అవకాశముందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మాత్రమే ప్రయాణాలు చేయాలని, రైతులు, ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని విపత్తు నిర్వహణ, వాతావరణ శాఖలు సూచించాయి.

## వ్యవసాయ, ఉద్యాన డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




హైదరాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి, 04 జూలై 2026: 2026–27 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల్లో డిగ్రీ కోర్సుల ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయా విశ్వవిద్యాలయాల అధికారులు వెల్లడించారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ శాస్త్రం, ఉద్యాన శాస్త్రం, వ్యవసాయ సాంకేతిక కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అలాగే కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న 284 సీట్ల భర్తీకి ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని, ప్రవేశాల విధానం, అర్హతలు, సీట్ల వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలపై పూర్తి సమాచారం సంబంధిత విశ్వవిద్యాలయాల అధికారిక ప్రకటనల్లో అందుబాటులో ఉందని రిజిస్ట్రార్లు తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



## మూడు రాజధానుల ప్రతిపాదనపై మరోసారి విమర్శలు.. అమరావతే రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం: చంద్రబాబు

అమరావతి, సందేశం టైమ్స్ ప్రతినిధి, 04 జూలై 2026: గత ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. 2014లో అమరావతిని రాజధానిగా అంగీకరించిన నాయకులు, అనంతరం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. రాజధాని అంశంపై ప్రతిపక్ష నాయకుల వైఖరి తరచూ మారుతూ వస్తోందని, ఒకసారి ఒక ప్రాంతం పేరును, మరోసారి మరో ప్రాంతం పేరును ప్రస్తావించడం ప్రజల్లో సందిగ్ధతకు దారితీసిందని అన్నారు. రాష్ట్రానికి శాశ్వత, సమగ్ర అభివృద్ధిని అందించే రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత కొన్నేళ్లలో నిలిచిపోయిన రాజధాని అభివృద్ధి పనులను తిరిగి వేగవంతం చేసి, మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సౌకర్యాల నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు. అమరావతి అభివృద్ధి రాష్ట్ర భవిష్యత్తు పురోగతికి కీలకమని ఆయన పేర్కొన్నారు.

## పెనుకొండకు భారీ తాగునీటి ప్రాజెక్టు.. రూ.100.69 కోట్లతో అమృత్ 2.0 పథకం కింద పనులకు శ్రీకారం



పెనుకొండ, సందేశం టైమ్స్ ప్రతినిధి, 04 జూలై 2026: అనంతపురం జిల్లాలోని పెనుకొండ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు అమృత్ 2.0 పథకం కింద రూ.100.69 కోట్ల అంచనా వ్యయంతో భారీ తాగునీటి ప్రాజెక్టును చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు సురక్షితమైన తాగునీటిని నిరంతరంగా అందించేలా ఆధునిక నీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా, పెనుకొండ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి కూడా ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వ, శుద్ధి, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం అందడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఊతమిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక



## ఎస్సీ స్మశాన వాటికలో సొంత నిధులతో స్నానాల గదులు, విడిది గృహం నిర్మించిన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.. ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు, జూలై 4 (సందేశం టైమ్స్, బి డేవిడ్): పటాన్ చెరువులోని చైతన్య నగర్ కాలనీలో గల ఎస్సీ స్మశాన వాటికలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన సొంత నిధులతో నిర్మింపజేసిన స్నానాల గదులు మరియు విడిది గృహాలను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గార్లు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. చైతన్య నగర్ కాలనీలోని ఎస్సీ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించే కాలనీవాసులు అంత్యక్రియల అనంతరం స్నానాలు చేయుటకు సదుపాయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అందులోనూ మహిళలు మరీ ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే తన సొంత నిధులతో స్నానాల గదులు మరియు విడిది గృహాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ వసతులను ప్రారంభించి అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ సంఘ సభ్యులు మాట్లాడుతూ.. శ్మశాన వాటికలో స్నానాల గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఈ సమస్యను తెలుసుకున్న మెట్టు కుమార్ యాదవ్ గారు వెంటనే స్పందించి తన సొంత నిధులతో స్నానాల గదులతో పాటు విడిది గృహాలను నిర్మించారని కొనియాడారు. తమ సమస్యను వారి సమస్యగా పరిగణించి తక్షణమే స్పందించి పరిష్కరించిన పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారికి ఎస్సీ సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘం అధ్యక్షులు బయగల్ల కృష్ణ, రుద్రారం శంకర్, లీడర్ రాములు, బిఎస్పి శంకర్, అడ్వకేట్ శ్రీరాములు, కొమరగూడెం వెంకటేష్, బలవంత్, భూపాల్, బొద్దుగారి విజయ్, అడ్వకేట్ మల్లేష్, బ్యాగరి శ్రీనివాస్, సుకన్య, కర్నె బాలు, బయగల్ల బలరాజ్, ఆల్విన్ కాలనీ అధ్యక్షులు సిహెచ్. సత్యనారాయణ, మెట్టు ఎల్లేష్, రవీంద్ర చారి, శాంతి నగర్ కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి, నిజామాబాద్ శ్రీను, కార్ రాజు, గుండమొల్ల రాజు, అజ్మత్ అజ్జూ, మెట్టు కళ్యాణ్ యాదవ్, తిరుపతి రెడ్డి, అఫ్జల్, జయశ్రీ, అజ్మేరి బేగం, చంద్రకళ, అనురాధా, జ్యోతి మరియు పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రూ. 2.37 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. ముత్తంగిని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



పటాన్చెరు, సందేశం టైమ్స్ బి డేవిడ్, జూలై 4: పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముత్తంగి డివిజన్ వివిధ కాలనీలలో రెండు కోట్ల 37 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, బోర్వెల్స్ నిర్మాణ పనులకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, రక్షిత మంచినీటి వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముత్తంగి డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామని, ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనుల కోసం దశలవారీగా నిధులు కేటాయిస్తూ, వాటిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసమే తాము నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పీటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, మేరాజ్ ఖాన్, సందీప్, ఆబీద్, రామకృష్ణలతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తండ్రి వర్ధంతి వేళ.. గ్రామానికి సిమెంట్ కుర్చీలు

నారాయణఖేడ్, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం తోర్నల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ తన తండ్రి కీ.శే. పి. లింగప్ప పాటిల్ 20వ వర్థంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి కీ.శే. లింగప్ప పాటిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని స్మరించుకుంటూ, ఆయన జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలిపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని ఎంతగానో అభినందిస్తూ, ప్రజలకు ఉపయోగపడే శాశ్వత సౌకర్యాలను కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పల్స్ పోలియోలో తెలంగాణ సరికొత్త రికార్డు.. 101.4 శాతం లక్ష్య సాధనతో వైద్య ఆరోగ్య శాఖ విశిష్ట విజయం.. సిబ్బందిని అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి, సందేశం టైమ్స్ కె. సంగమేశ్వర్ (సంగారెడ్డి జిల్లా ఇంచార్జి), జులై 4: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన పల్స్ పోలియో టీకా కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. ప్రతి చిన్నారికి చేరువగా పోలియో చుక్కలు అందించి, వారి సురక్షిత భవిష్యత్తుకు బాటలు వేస్తూ తెలంగాణ మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. ఈ మహత్తర క్రతువులో భాగంగా రాష్ట్రంలో లక్ష్యంగా నిర్దేశించుకున్న 40,97,749 మంది చిన్నారులకు బదులుగా, ఏకంగా 41,53,185 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం విశేషం. దీని ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ 101.4 శాతం లక్ష్య సాధనతో సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ ఘన విజయంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్య తెలంగాణ, పోలియో రహిత తెలంగాణ సాధనే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అంకితభావంతో కృషి చేసిన ప్రతి అధికారికి, వైద్యులకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీ సిబ్బందికి, వాలంటీర్లతో పాటు ప్రతి ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సిబ్బందికి మంత్రి గారు తన హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఎంతో బాధ్యతతో తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, ఈ బృహత్తర కార్యక్రమ విజయవంతంలో కీలక భాగస్వాములైన తెలంగాణ రాష్ట్ర తల్లిదండ్రులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు ప్రకటించారు. ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యమే అసలైన బలమని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

## సర్కారు దవాఖానాల్లో ఫర్టిలిటీ సేవలు!





సంగారెడ్డి, సందేశం టైమ్స్ కె. సంగమేశ్వర్ (సంగారెడ్డి జిల్లా ఇంచార్జి), జూలై 4: రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంతాన సాఫల్య (ఫర్టిలిటీ) వైద్య సేవలను అన్ని జిల్లాల వరకు విస్తరించడంతో పాటు, ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్లలో పారదర్శకత, నాణ్యతా ప్రమాణాల అమలుపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ, పెట్లబుర్జు ప్రభుత్వ ఆస్పత్రుల్లో విజయవంతంగా కొనసాగుతున్న ఐవీఎఫ్ (IVF) సెంటర్ల పనితీరును మంత్రి క్షుణ్ణంగా సమీక్షించగా, ఇప్పటివరకు ఈ రెండు ప్రతిష్ఠాత్మక కేంద్రాల ద్వారా సుమారు 35 వేల మందికి పైగా లబ్ధిదారులకు అత్యాధునిక వైద్య సేవలు అందించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రస్తుతం 490 జంటలకు ఐవీఎఫ్ చికిత్స కొనసాగుతుండగా, చికిత్స పొందిన వారిలో ఇప్పటికే 23 మంది మహిళల్లో గర్భధారణ నిర్ధారణ (ప్రెగ్నెన్సీ పాజిటివ్) అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అద్భుత విజయాలను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలోని ఇతర ప్రధాన జిల్లాల్లో కూడా ఫర్టిలిటీ వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన కార్యాచరణను తక్షణమే రూపొందించాలని మంత్రి అధికారులకు సూచించారు. అదే సమయంలో, ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్లలో రోగుల నుంచి వసూలు చేసే ఫీజుల్లో పారదర్శకత ఉండాలని, అక్కడ ప్రభుత్వ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలయ్యేలా పటిష్టమైన నియంత్రణ, నిఘా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## బాచుపల్లి పోలీసుల చాకచక్యం బంగారు గొలుసు రికవరీ!




సంగారెడ్డి, సందేశం టైమ్స్ కె. సంగమేశ్వర్ (సంగారెడ్డి జిల్లా ఇంచార్జి), జూలై 4: ప్రగతి నగర్‌లో ఓ మహిళ షాపింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా పోగొట్టుకున్న నల్లపూసల బంగారు గొలుసును బాచుపల్లి పోలీసులు అత్యంత వేగంగా స్పందించి రికవరీ చేశారు. బాధితురాలి నుంచి ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన బాచుపల్లి డీఐ ఆధ్వర్యంలోని క్రైమ్ బృందం పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఆధునిక సాంకేతిక ఆధారాల సహాయంతో సదరు బంగారు గొలుసును విజయవంతంగా స్వాధీనం చేసుకుని, దానిని బాధితురాలికి సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా బాచుపల్లి పోలీసుల తక్షణ స్పందన, సమర్థవంతమైన దర్యాప్తు శైలిని, ప్రజల ఆస్తుల భద్రత పట్ల వారు చూపుతున్న నిబద్ధతను స్థానికులు ఎంతో అభినందించారు. పోయిన సొత్తును సకాలంలో తిరిగి దక్కించుకున్న బాధితురాలు పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల అప్రమత్తత, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం వల్లే ఈ రికవరీ సాధ్యమైందని, ఇది ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని మరింత పెంపొందించిందని స్థానికులు కొనియాడారు.

## కల్హేర్ పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం!



సంగారెడ్డి, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన కల్హేర్ పోలీస్ స్టేషన్ ఇప్పటివరకు తాత్కాలికంగా గ్రంథాలయ భవనంలో కొనసాగిందని, ప్రస్తుతం అన్ని అధునాతన సౌకర్యాలతో కూడిన నూతన భవనంలో సేవలు ప్రారంభించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ నూతన భవనం ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని, మండల ప్రజలు ఎలాంటి సమస్యలైనా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని స్పష్టం చేస్తూ, యువత చెడు వ్యసనాలకు, ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. జిల్లాలో గంజాయి సాగు, మాదక ద్రవ్యాల విక్రయాలు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ఎక్కడైనా ఇటువంటి అక్రమాలు గమనించిన వెంటనే జిల్లా ఎస్-న్యాబ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంలో మౌలిక సదుపాయాలు కీలకమని, ఈ నూతన పోలీస్ స్టేషన్ భవనం సిబ్బంది విధి నిర్వహణను మరింత సమర్థవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టీ సీఐ వెంకట్ రెడ్డి, కల్హేర్ ఎస్ఐ రవిగౌడ్, సిర్గాపూర్ ఎస్ఐ మహేష్, కంగ్టీ ఎస్ఐ దుర్గారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపల్లిలో తొలి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం!

కోహిర్, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: కోహిర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో తొలిసారిగా ఇందిరమ్మ రాజ్యంలో నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇంటి యజమాని పంచలిగాల మల్లేశంకు సంబంధించిన ఈ నూతన ఇందిరమ్మ ఇంటిని కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లన్న పటేల్ రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ శుభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ న్యాలకంటి రాజేశ్వరి సురేష్, ఉపసర్పంచ్ టం టం లక్ష్మి దశరథ్, వార్డ్ సభ్యులు పెండా విట్టల్, టం టం శ్రీలత, ఎడ్ల రమేష్, పంగలి ప్రభు, అల్లపు వెంకటేశంలతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పెండా అంజయ్య, పార్టీ నాయకులు టం టం సాయిలు, విద్యాసాగర్, జగదీశ్, స్వామి, ఆశ్రఫ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పేదల సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేయగా, స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు!

మహబూబాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ శాఖ సంయుక్త బృందాలు విస్తృతంగా దాడులు నిర్వహించాయి. వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శనిగపురం తండా, బోడగుట్ట తండా, నడివాడ, గడ్డిగూడెం తండా మరియు అనంతారం గ్రామాల్లో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, డీటీఎఫ్ మహబూబాబాద్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు సంయుక్తంగా ఈ దాడులు చేపట్టాయి. ఈ తనిఖీల్లో భాగంగా ముగ్గురు నిందితులపై కేసులు నమోదు చేయడంతో పాటు, వారి వద్ద నుంచి 17 లీటర్ల నాటుసారా, 10 కిలోల పటికను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నాటుసారా తయారీ కొరకు సిద్ధంగా ఉంచిన సుమారు 1200 లీటర్ల బెల్లం పానకాన్ని అధికారులు అక్కడికక్కడే పూర్తిగా ధ్వంసం చేశారు. అనంతరం పట్టుబడిన నిందితులను తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెల్లడించారు. జిల్లాలో అక్రమ మద్యం, నాటుసారా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.



## వట్‌పల్లిలో ఓటరు జాబితా సవరణ ప్రారంభం!

వట్‌పల్లి, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు వట్‌పల్లి మండలంలో "ఎస్ఐఆర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, బీఎల్ఏలు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అలాగే ఓటరు కార్డులలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదుపై హరీష్ రావు సమీక్ష!



సంగారెడ్డి, సందేశం టైమ్స్ వి సాయి, జూలై 4: సంగారెడ్డి పట్టణంలోని పిఎన్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సభ్యత్వ నమోదు మరియు "ఎస్ఐఆర్" (SIR - స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు విచ్చేసి, పార్టీ శ్రేణులకు, ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి, ప్రతీ ఇంటికీ బీఆర్ఎస్ సభ్యత్వాన్ని విజయవంతంగా చేర్చడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్యరావు, స్థానిక మున్సిపల్ చైర్మన్‌లతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గులాబీ దళ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గణేష్ గడ్డ ఆలయంలో హరీష్ రావు పూజలు!

సంగారెడ్డి, సందేశం టైమ్స్ వి సాయి, జూలై 4: సంగారెడ్డి జిల్లా రుద్రారం గణేష్ గడ్డ ఆలయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించి, అక్కడ వెలసిన శ్రీ గణేష్ గడ్డ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందించారు. మాజీ మంత్రి రాకను పురస్కరించుకుని స్థానిక ప్రజాప్రతినిధులు, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలు అనుభవించాలని, ప్రజల సంక్షేమం కోసమే తాను ఈ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు హరీష్ రావు పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడ్దాన్పల్లిలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన!



చౌటకూరు, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం ఆందోల్ నియోజకవర్గంలోని తాడ్దాన్పల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ మఠం బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఈ గ్రామంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్రకళ చంద్రయ్య, పెంటయ్య, నిసార్, లడ్డులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.



## ఇంద్రేశంలో పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా!

పటాన్చెరు, సందేశం టైమ్స్ వి సాయి, జూలై 4: పటాన్చెరు పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ మహాదేవపురం కాలనీలో గల సర్వే నంబర్ 214 లోని 650 గజాల విలువైన పార్కు స్థలాన్ని ఆక్రమించేందుకు జరిగిన అక్రమ ప్రయత్నాన్ని హైడ్రా అధికారులు అత్యంత చాకచక్యంగా అడ్డుకున్నారు. సదరు కాలనీలోని పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు ఒక బీఆర్ఎస్ కో-ఆప్షన్ సభ్యుడు రాత్రికి రాత్రే బోర్ వేయించి అక్రమంగా ఆక్రమణకు ప్రయత్నించాడని స్థానిక కాలనీవాసులు ఆరోపిస్తూ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాలనీ ప్రతినిధుల నుంచి అందిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన హైడ్రా మరియు మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగి సదరు స్థలాన్ని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆక్రమణ ప్రయత్నాలను పూర్తిగా తిప్పికొట్టి, ప్రభుత్వానికి చెందిన ఆ పార్కు స్థలం చుట్టూ రక్షణగా ఫెన్సింగ్ (కంచె) ఏర్పాటు చేసి కఠినమైన రక్షణ చర్యలు చేపట్టారు. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన పార్కు స్థలాన్ని అక్రమార్కుల చెర నుంచి కాపాడేందుకు అధికారులు తీసుకున్న ఈ వేగవంతమైన చర్యల పట్ల మహాదేవపురం కాలనీవాసులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## కాలనీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు!

పటాన్చెరు, సందేశం టైమ్స్ వి సాయి, జూలై 4: రామచంద్రపురం డివిజన్‌లోని మయూరి నగర్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను మాజీ కార్పొరేటర్ గురు గడ్డ పుష్ప నాగేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడి, రాబోయే రెండు రోజుల్లోనే ఈ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఘనంగా హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ సాయి నగర్ కాలనీని సందర్శించి, అక్కడ వర్షపు నీరు నిలిచిపోతున్న సమస్యపై సంబంధిత మున్సిపల్ అధికారులు తో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. తాము ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటామని, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి నిరంతరం కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు.. అర్హులకు అన్యాయం!

ఖమ్మం, సందేశం టైమ్స్ శెట్టి సురేష్ (ఖమ్మం జిల్లా ఇన్చార్జ్), జూలై 4: ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడత కేటాయింపుల్లో తీవ్ర నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని, అర్హులైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిరుపేదలను గుర్తించేందుకు గ్రామ సెక్రెటరీ, మండల హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఖాళీ స్థలాల ఫోటోలను జతపరచి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా, అర్హత లేని వారికి ఇళ్లు కేటాయించారని స్థానికులు మండిపడుతున్నారు. నాగులవంచ గ్రామానికి చెందిన అని రామయ్య (తండ్రి లచ్చయ్య) అనే నిరుపేద రేకుల షెడ్డు ఇటీవల వీచిన గాలికి పూర్తిగా లేచిపోయి, నివాసయోగ్యం కాని స్థితిలో పక్కవారి ఇంట్లో ఆశ్రయం పొందుతున్నప్పటికీ, మొదటి విడతలో అతనికి ఇల్లు కేటాయించకపోవడం అధికారుల విచారణ లోపాలను ఎత్తిచూపుతోంది. దీనికి విరుద్ధంగా, ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారికి, ఖమ్మం నగరంలో పెద్ద అపార్ట్‌మెంట్ ఉన్న సంపన్నులకు మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇళ్లను చట్టవిరుద్ధంగా కేటాయించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిరుపేదలకు అండగా నిలవడమే లక్ష్యంగా పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయాలకు గండి కొడుతూ, రాజకీయ పక్షపాతంతో కొందరు చేస్తున్న ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్, గృహ నిర్మాణ శాఖా మాత్యులకు త్వరలోనే ఆధారాలతో సహా అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు నియోజకవర్గ ప్రతినిధులు వెల్లడించారు. ఇకనైనా రాజకీయ విపక్షాలు లేకుండా, అర్హులైన నిజమైన పేదలకే రెండో విడతలోనైనా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి న్యాయం చేయాలని, అప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్య స్థాపన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు!




చింతకాని, సందేశం టైమ్స్ శెట్టి సురేష్ (ఖమ్మం జిల్లా ఇంచార్జ్), జూలై 4: ఖమ్మం జిల్లా చింతకాని మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించిన నూతన గృహ ప్రవేశ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. మండల కేంద్రానికి చెందిన గడ్డం వెంకటేశ్వర్లు, భవాని దంపతుల సొంతింటి కల నెరవేరడంతో, వారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కత్తిరించి గృహాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీకలని, అర్హులైన ప్రతి నిరుపేదకు సొంతిల్లు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కొనియాడారు. తమ కష్టాన్ని గుర్తించి, అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇల్లు మంజూరు చేసి తమ దశాబ్దాల కలను నిజం చేసినందుకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆనందోత్సాహాల మధ్య జరిగిన శుభ కార్యక్రమంలో చింతకాని వార్డు మెంబర్ కిలారు బాబురావుతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కోలా నాగేశ్వరరావు, చింతల సైదులు, కొడవకంటి మోహన్ రావు, గంధసిరి శ్రీను, గంధసిరి వెంకటేశ్వర్లు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల బంధుమిత్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణతోనే భావితరాల సంక్షేమం: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



సత్తుపల్లి, సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ శెట్టి సురేష్, జూలై 4: భావితరాల సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక బాధ్యతగా భావించి మొక్కలను పెద్ద ఎత్తున నాటి సంరక్షించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ కళాశాల మైదానంలో విద్యార్థులు, యువత, ప్రజలతో నిర్వహించిన వనమహోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి స్వయంగా మొక్కలు నాటడమే కాకుండా, జేవీఆర్ కళాశాల నుండి పాత సెంటర్ వరకు నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు; ఈ ర్యాలీలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి పర్యావరణ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించగా, జానపద కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సభలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంత భారీ స్థాయిలో ఉత్సాహభరితంగా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెబుతూ, వనమహోత్సవం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదని, దీనిని దసరా, దీపావళి లాగా ఒక పండుగలా, సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. చరిత్రలో చక్రవర్తి అశోకుడు ఒక వృద్ధుడి మాటలతో స్ఫూర్తి పొంది తన రాజ్యం అంతటా రహదారుల వెంట మొక్కలు నాటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం ద్వారా రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల వల్ల జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రకృతిని నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ విపత్కర పరిస్థితులు వస్తున్నాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, భావితరాల భవిష్యత్తును కాపాడే సామాజిక ఉద్యమమని అభివర్ణించారు; పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలకు మొక్కల పెంపకమే శాశ్వత పరిష్కారమని, ఈ రోజు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు అమూల్యమైన ఆస్తి అని స్పష్టం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గం విద్య, అభివృద్ధి, సామాజిక చైతన్యంలో ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, ఈ భారీ వనమహోత్సవ ర్యాలీ రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని కొనియాడారు. ఈ ఘనమైన పర్యావరణ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు మట్టా దయానంద్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## అయోధ్య రామాలయంలో చోరీ దురదృష్టకరం.. ఖండిస్తున్నాం: ఆర్ఎస్ఎస్

సంగారెడ్డి, సందేశం టైమ్స్ కె. సంగమేశ్వర్ (సంగారెడ్డి జిల్లా ఇంచార్జి), జులై 4: దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన అయోధ్య రామాలయంలో నిధుల చోరీ మరియు దుర్వినియోగం ఘటనపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఎట్టకేలకు తొలిసారిగా అధికారికంగా స్పందించింది. ఆలయ నిధులను దోచుకోవడం అత్యంత దురదృష్టకరమని, ఈ అక్రమ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో హిందూ సమాజం అంతా ఎంతో సహనం, సంయమనం పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. పవిత్రమైన హిందూ మతాన్ని, హిందువులను అపఖ్యాతి పాలు చేసేందుకే ఇలాంటి దుశ్చర్యల వెనుక పెద్ద కుట్ర జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కలకలం రేపిన ఈ ఘటనను అడ్డుపెట్టుకుని లబ్ధి పొందాలని చూస్తున్న దేశ వ్యతిరేక, హిందూ వ్యతిరేక శక్తుల కుటిల ప్రయత్నాలను ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తిప్పికొట్టాలని హోసబాలే తన అధికారిక ప్రకటనలో దేశ ప్రజలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి!



పటాన్చెరు, సందేశం టైమ్స్ వి సాయి, జూలై 4: పాఠశాలల్లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలన్నింటినీ అధికారిక వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని పటాన్చెరు మండల విద్యాధికారి (ఎంఈఓ) నాగేశ్వర్ నాయక్ ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో (హెచ్ఎంలు) నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన ప్రతీ విద్యార్థి రికార్డును ఆన్‌లైన్ వ్యవస్థలో పారదర్శకంగా పొందుపరచాలని సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పర్యవేక్షణతో పాటు, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యున్నత నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ ప్రాధాన్యత కలిగిన సమీక్షా సమావేశంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు మరియు మండల వనరుల కేంద్రం (MRC) సిబ్బంది పాల్గొన్నారు

# దేశ వైద్య చరిత్రలో తెలంగాణకు స్వర్ణాక్షరాల ఘనత!







సంగారెడ్డి, సందేశం టైమ్స్ కె.సంగమేశ్వర్ (సంగారెడ్డి జిల్లా ఇంచార్జి), జూలై 4: దేశ వైద్య రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో అరుదైన మైలురాయిని అధిగమించి సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్యులు భారతదేశంలోనే తొలిసారిగా ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒకే రోగికి ఒకేసారి ఐదు అవయవాల (మల్టీ-విసెరల్) మార్పిడి శస్త్రచికిత్సను అత్యంత విజయవంతంగా నిర్వహించి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ అసాధారణ మరియు అరుదైన విజయాన్ని సాధించిన ఉస్మానియా వైద్య బృందాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఘనంగా సన్మానించి, ట్రాన్స్‌ప్లాంట్ బృందానికి శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో ఒకటిగా గుర్తింపు పొందిన మల్టీ-విసెరల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ప్రభుత్వ ఆస్పత్రిలో విజయవంతంగా నిర్వహించడం తెలంగాణ వైద్య రంగ సామర్థ్యానికి నిదర్శనమని, ఉస్మానియా వైద్యులు యావత్ దేశానికే గర్వకారణమైన ఘనతను తీసుకొచ్చారని కొనియాడారు. డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని ట్రాన్స్‌ప్లాంట్ బృందం ఏకంగా 36 గంటలపాటు నిరంతరాయంగా శ్రమించి ఈ అరుదైన శస్త్రచికిత్సను విజయవంతం చేసిందని మంత్రి ప్రశంసిస్తూ, ఈ ప్రక్రియలో పాల్గొన్న సర్జన్లు, అనస్థీషియా నిపుణులు, గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు, క్రిటికల్ కేర్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్లను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అవయవదానం ద్వారా మరో ప్రాణానికి జీవం పోసిన అవయవదాత కుటుంబ సభ్యుల మహోన్నత సేవాభావాన్ని కొనియాడుతూ, "అవయవదానం మహాదానం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ సమాజంలో విస్తృతంగా చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని, గత రెండున్నర సంవత్సరాల్లో ఆరోగ్యశాఖలో సుమారు 15 వేల పోస్టులను భర్తీ చేయడంతో పాటు తాజాగా మరో 6,238 పోస్టులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పాత, అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఆస్పత్రులు, వైద్య కళాశాలలకు కొత్త భవనాలు నిర్మిస్తూ అత్యాధునిక వైద్య పరికరాలు, అధునాతన ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రపంచ స్థాయి అత్యున్నత వైద్య సేవలు అందించగలమని ఉస్మానియా వైద్యులు మరోసారి నిరూపించారని మంత్రి సగర్వంగా ప్రకటించారు.



## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెల తొలి తేదీకే జీతాలు విడుదల!

హైదరాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు, విశ్వవిద్యాలయాలు, ఇతర ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, గౌరవ వేతన సిబ్బందికి ఈ నెల మొదటి తేదీనే జీతాలను ఆర్థిక శాఖ అధికారికంగా విడుదల చేసింది. గతంలో జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యం కారణంగా సదరు ఉద్యోగులు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా ప్రతి నెల ఆలస్యం కాకుండా ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రి ఇటీవల ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక శాఖ స్పందించి అన్ని ప్రభుత్వ శాఖలు, విభాగాలకు ప్రత్యేక సర్క్యులర్ జారీ చేస్తూ, జీతాల బిల్లుల సమర్పణ, క్షేత్రస్థాయి పరిశీలన, ఆడిట్, ఆథరైజేషన్ ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రతి నెల 25వ తేదీలోగా జీతాలు, రెమ్యునరేషన్ బిల్లులను ట్రెజరీ మరియు పే అండ్ అకౌంట్స్ విభాగాలకు తప్పనిసరిగా సమర్పించాలని, నెల చివరి పని దినానికల్లా ఆడిట్, ఆథరైజేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సర్క్యులర్‌లో స్పష్టం చేయడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీరంగూడ స్వధార్ హోం తనిఖీ: బాధిత మహిళలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి!






సంగారెడ్డి, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో బీరంగూడలోని స్వధార్ హోంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధిత మహిళలకు అందుతున్న వసతి, నాణ్యమైన ఆహారం, వైద్య సేవలు, భద్రత, పరిశుభ్రత, మానసిక కౌన్సెలింగ్‌తో పాటు ఇతర సంక్షేమ సౌకర్యాలను ఆమె క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం బాధిత మహిళలతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితి, ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. హోంలో ఆశ్రయం పొందుతున్న వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితుల హక్కులను పరిరక్షిస్తూ అవసరమైన న్యాయ సహాయం, కౌన్సెలింగ్, పునరావాస సేవలను సకాలంలో అందించాలని పేర్కొన్నారు. న్యాయపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన వారు సంగారెడ్డిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించి న్యాయం పొందవచ్చని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

# సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను సందర్శించిన కలెక్టర్ ప్రతీక్ జైన్!



సంగారెడ్డి, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: సంగారెడ్డి పట్టణంలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం అత్యంత ఆసక్తిగా సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలో ప్రత్యేకంగా ప్రదర్శించిన జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, ఎలక్ట్రానిక్స్, గణితం, వినోదాత్మక విజ్ఞాన ప్రదర్శనలు, ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్తల వివరాలు, అంతరిక్ష ఫోటో గ్యాలరీ, అధునాతన శాటిలైట్ నమూనాలు, డైనోసార్ నమూనా, బొటానికల్ గార్డెన్‌తో పాటు అక్కడి సమావేశ మందిరంలో స్థానిక విద్యార్థులు ఎంతో సృజనాత్మకంగా రూపొందించిన గణిత ప్రాజెక్టులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా సైన్స్ మ్యూజియంలో త్వరలోనే రోబోటిక్స్‌కు సంబంధించిన అత్యాధునిక పరికరాలను కూడా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న సంచార విజ్ఞాన ప్రయోగశాల, సోహం రోబోటిక్స్, జన్య ఫౌండేషన్ సైన్స్ ల్యాబ్ కార్యక్రమాల పురోగతిని అధికారులు కలెక్టర్‌కు వివరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సంచార విజ్ఞాన ప్రయోగశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఉన్న సైన్స్ ల్యాబ్‌లను సమర్థవంతంగా వినియోగిస్తూ విద్యార్థుల్లో చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధనా శక్తిని పెంపొందించాలని, పరిసరాల్లో సులభంగా లభ్యమయ్యే వస్తువులతో నిజజీవితానికి అనుసంధానంగా ఉపాధ్యాయులు బోధన చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను సందర్శించాలనుకునే పాఠశాలల ప్రతినిధులు ముందస్తుగా జిల్లా సైన్స్ అధికారి పి. సిద్ధారెడ్డిని సంప్రదించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అధికారులు వెల్లడించిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శంకర్, డీసీఈబీ కార్యదర్శి లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి పి. సిద్ధారెడ్డి తదితర విద్యాశాఖ ప్రముఖులు పాల్గొన్నారు.




# రైతన్నలకు గుడ్‌న్యూస్: 5 ఎకరాల వరకు రైతుభరోసా నిధుల విడుదల!

హైదరాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి, జూలై 4: తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం మరో సంతోషకరమైన శుభవార్త అందించింది. యాసంగి, వానాకాలం పంటల పెట్టుబడి సాయంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియ అత్యంత విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా తాజాగా 5 ఎకరాల లోపు భూమి కలిగిన చిన్న, సన్నకారు రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతుభరోసా నిధులను ప్రభుత్వం అధికారికంగా జమ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధుల విడుదల కార్యక్రమం వరుసగా నాలుగో రోజుకు చేరుకోగా, తక్కువ భూమి ఉన్న రైతులకు ముందస్తు ప్రాధాన్యత ఇస్తూ విడతల వారీగా నిధుల పంపిణీని అధికారులు వేగవంతం చేశారు. మొదట ఒకటి, రెండు ఎకరాలు ఉన్న రైతులతో ప్రారంభమైన ఈ అకౌంట్ల జమ ప్రక్రియ, ప్రస్తుతం 5 ఎకరాల వరకు విస్తరించడం విశేషం. నేరుగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానంలో రైతుల బ్యాంకు ఖాతాల్లోనే నిధులు నేరుగా జమ అవుతుండటంతో లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు తక్షణ సమాచార సందేశాలు చేరుతున్నాయి. రాష్ట్రంలో సాగు చేస్తున్న అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ పెట్టుబడి సాయాన్ని సకాలంలో అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు ముమ్మరం చేసిందని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు: హవెలిఘనపూర్ ఎస్సై సత్యనారాయణ!







మెదక్, సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గం ప్రతినిధి, జూలై 4: మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు (ఐపీఎస్) ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల సంపూర్ణ నిర్మూలన, అక్రమ రవాణా నివారణే లక్ష్యంగా హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్ధన గ్రామంలో శుక్రవారం పోలీసులు ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో గ్రామంలోని వివిధ హోటళ్లు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మత్తు పదార్థాల విక్రయం, నిల్వ, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా తనిఖీలు చేపట్టడంతో పాటు స్థానిక పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, నష్టాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హవేళీఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు అయిన యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తులు లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దుకాణదారులు చట్టాలను తప్పనిసరిగా పాటించాలని, నిషేధిత వస్తువులను విక్రయించవద్దని సూచిస్తూ, గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, జిల్లాలో ఇటువంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేసిన ఈ కార్యక్రమంలో హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు నార్కోటిక్ డాగ్ హ్యాండ్లర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## భూ రీసర్వే ప్రక్రియను గడువులోగా, పారదర్శకంగా పూర్తి చేయాలి: సీసీఎల్ఏ డీ.ఎస్ లోకేష్ కుమార్

